





ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం


స్మార్ట్ ఎడిషన్
EVENING 6 PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 305 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 +https:www.prajarepublic.com + వెల - 1/-
శుక్రవారం 06 జూన్ 2025
RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

## మహిళల్లో ప్రాణాంతకరంగా మారుతున్న సైలెంట్ హార్ట్ ఎటాక్

### మగవాళ్ళు జాగ్రత్తగా ఉండాలి






పి.నజీర్ అహమ్మద్ కర్నూలు బ్యూరో

**కర్నూలు బ్యూరో, జూన్ 6, (రిపబ్లిక్ న్యూస్):** మహిళలకు వచ్చే గుండె సమస్యలు, రుమాటిక్ వాల్యులర్ గుండె సమస్యలు, ప్రసవానంతర కార్డియోమయోపతి, ప్రైమరీ పల్మనరీ, హైపర్‌టెన్షన్సిస్టమిక్ ఎరిథెమాటో సమస్యలు మగవారికంటే ఆడవారికే ఎక్కువగా వస్తాయి. ఆడవారికి గుండె సమస్యలు తక్కువగా వస్తాయని చాలా మంది అనుకుంటారు. కానీ, వీటిని అంత తేలికగా తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. గుండె సమస్యలు, ముఖ్యంగా కరోనరి ఆర్టరీ సమస్యలు మగవారికే వస్తాయని అనుకుంటారు. అయితే, మెనోపాజ్ తర్వాత ఈ సమస్య ఆడవారిలోనూ పెరుగుతుంది. వాస్తవానికి ఆడవారికి గుండె సమస్యలు వచ్చే ముందు ఎలాంటి లక్షణాలు కనిపించవు. దీని వల్ల ట్రీట్‌మెంట్ తీసుకునే అవకాశం తక్కువగా ఉంటుందని డేటా చెబుతోంది. సాధారణంగా ఆడవారికి గుండె సమస్యలు వచ్చేటప్పుడు లక్షణాలలో సాధారణ ఛాతీ నొప్పి కంటే శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, అలసట, ఎక్కువగా చెమట, ఉబ్బరం వంటి లక్సణాలు ఉంటాయి. వీటిని గుండె సమస్యలు కాకుండా ఇతర సమస్యలు అనుకుంటారు.

దీంతో వీటిని హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ కూడా అంతగా పట్టించుకోకుండా లేట్ చేస్తుంటారు. అంతేకాకుండా దీనికి నివారణ ఏంటి అని తెలుసుకోవడం, షుగర్ వంటి సమస్యల గురించి తెలుసుకోవడం కూడా ఆడవారు చేయరు. ఊబకాయం, హైబీపి, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండడం వల్లే మగవారు, ఆడవారిలో గుండె సమస్యలకి కారణాలు. అయితే, ఆడవారిలో మరికొన్ని కారణాలు కూడా ఉంటాయి. వీటి వల్లే వారిలో ఎక్కువ సమస్యలు వస్తాయి. ఉదాహారణకం స్మోకింగ్ మగవారికంటే ఆడవారిలో ఎక్కువ ప్రమాదకారకం. అదే విధంగా, ఎక్సర్‌సైజ్ చేయకపోవడం, ఇక మగవారితో పోలిస్తే ఆడవారిలోఒత్తిడి, డిప్రెషన్ కూడా హార్ట్ హెల్త్‌పై ఎఫెక్ట్ చూపిస్తుంది. షుగర్ ఉన్న మగవారి కంటే ఆడవారికే గుండె సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉండడమే కాకుండా సైలెంట్ హార్ట్ ప్రాబ్లమ్ వచ్చే అవకాశం ఉంటుంది. అదే కాకుండా ప్రెగ్నెన్సీ టైమ్‌లో హైబీపి, షుగర్ వంటి సమస్యలు కూడా ప్రమాదాన్ని పెంచుతాయి. ఇదే కాకుండా కుటుంబంలో ఎవరికైనా ఉన్నా ఆ జన్యు కారణాల వల్ల సమస్య వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, గుండెని కాపాడుకోవాలి.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఇలాంటి సమస్యలు రాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. దీంతో గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. దీనికోసం ఏం చేయాలంటే స్మోకింగ్, పొగాకుని తగ్గించాలి. ఎందుకంటే ఇవి రక్తనాళాలను దెబ్బతీసి, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. దీనికోసం మీరు నిపుణుల సాయం కూడా తీసుకోవచ్చు.పోషకాహారం తినాలి. హోల్‌గ్రెయిన్స్, పండ్లు, కూరగాయలులో ఫ్యాట్ డెయిరీ ప్రోడక్ట్స్, లీన్ ప్రోటీన్స్ తీసుకోవాలి. ఉప్పు, చక్కెర, అన్‌హెల్దీ ఫ్యాట్స్‌ని తగ్గించాలి. మంచి లైఫ్‌స్టైల్ ఫాలో అవ్వాలి. రెగ్యులర్ వర్కౌట్ చేయాలి. సరైన బరువు ఉండేలా చూడండి.



ఒత్తిడిని తగ్గించుకోవాలి. దీనికోసం మెడిటేషన్ చేయాలి. ఆల్కహాల్ తగ్గించాలి. మంచి లైఫ్‌స్టైల్ ఫాలో అవుతూ సరైన మెడికేషన్ ,బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్‌ని సరిగా మెంటెయిన్ చేస్తేగుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అదే విధంగా, మంచి నిద్ర కూడా ముఖ్యమే. కాబట్టి, రోజుకి కనీసం 7 నుంచి 9 గంటలు నిద్ర ఉండేలా చూసుకుంటే గుండె సమస్యల్ని తగ్గించుకోవచ్చు.

## జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైంది:చంద్రబాబు

ప్రధాని మోదీ నాయకత్వంలో జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.



**అమరావతి, జూన్ 6, (రిపబ్లిక్ న్యూస్):** ప్రధాని మోదీ నాయకత్వంలో జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్లతో కూడిన భూభాగంలో రెండు కీలక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి అంకితం చేసిన మోదీని అభినందిస్తున్నట్లు చెప్పారు. చినాబ్ బ్రిడ్జ్.. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు ఆర్చ్ వంతెన కాగా.. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెనను నిర్మించినట్లు వెల్లడించారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మెరుగుపరుస్తుందని, జీవనోపాధి అవకాశాలను సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు. వందేభారత్ రైళ్ల ద్వారా అన్ని వాతావరణ పరిస్థితుల్లో మాతా వైష్ణోదేవి కొలువైన కటా నుంచి శ్రీనగర్ వరకు రైలు కనెక్టివిటీ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## నెలకు 2 క్యాబినెట్ భేటీలు.. తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.
ఇకపై నెలకు రెండు సార్లు క్యాబినెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది.



**హైదరాబాద్, జూన్ 6, (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై నెలకు రెండు సార్లు క్యాబినెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. 15 రోజులకోసారి భేటీ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. విధాన నిర్ణయాల్లో జాప్యాన్ని నివారించేందుకు ఈమేరకు చర్యలు తీసుకున్నారు. ప్రతి నెల మొదటి, మూడో శనివారం క్యాబినెట్ భేటి జరుగనుంది.

## చినాబ్ పై చికుబుకు.. ప్రపంచంలోనే ఎత్తైన వంతెనను ప్రారంభించిన మోదీ

ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే బ్రిడ్జ్ చినాబ్ వంతెనను నేడు ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు.

**జూన్ 6, (రిపబ్లిక్ న్యూస్):** శతాబ్దపు కల నేటితో సాకారమైంది. ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చి బ్రిడ్జి అయిన చినాబ్ ఉక్కు వంతెనను ప్రధాని మోదీ శుక్రవారం ప్రారంభించారు. కట్రా నుంచి కాశ్మీర్కు వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా ఆ వంతెన అందుబాటులోకి వచ్చింది. అత్యంత దుర్లభమైన శివాలిక్, పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ కశ్మీర్ లోయకు రైలును నడపాలన్న బ్రిటీష్ కాలం నాటి ప్రణాళిక ఇప్పటికి కార్యరూపం దాల్చింది. అలాగే కటాలో రూ.46వేల కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. కట్-శ్రీనగర్ మధ్య రైలుకు ఆయన జెండా ఊపారు.

దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెన (కేబుల్ బ్రిడ్జి)ను కూడా ప్రారంభించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ప్రధాని జమ్మూకశ్మీర్లో పర్యటించడం ఇదే తొలిసారి. ఉధంపుర్లోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్లో దిగిన మోదీ.. వంతెన ప్రారంభానికి ముందు దానిని పరిశీలించారు. అలాగే జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్తో మాట్లాడారు. ఈ సందర్భంగా చినాబ్, అంజీ వంతెనలపై పరుగులు తీసిన వందేభారత్ రైలులో మోదీ ప్రయాణించారు. అనంతరం మోదీ కటాధాలో బహిరంగ ర్యాలీలో పాల్గొంటారు. ఉగ్రదాడి నేపథ్యంలో భారీ స్థాయిలో భద్రతా బలగాలను మోహరించారు.





### చినాబ్ వంతెన ప్రత్యేకతలివీ..

రైలు మార్గం ద్వారా కశ్మీర్ను భారత్లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానించేందుకు చేపట్టిన ఉధంపుర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే ప్రాజెక్టులో ఈ వంతెన భాగం. చినాబ్ నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తులో దీన్ని నిర్మించారు. దీని పొడవు 1,315 మీటర్లు. ఇప్పటివరకు చైనాలోని బెయిపాన్ నదిపై ఉన్న షుబాయ్ రైల్వే వంతెన (275 మీటర్లు ఎత్తు) పేరుతో ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. పారిస్లోలోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్ తో పోలిస్తే దీని ఎత్తు 30 మీటర్లు ఎక్కువ కావడం విశేషం. అతివేగం, భూకంపాలు, వరదలు, బాంబు పేలుళ్లను సైతం తట్టుకునేలా అత్యాధునిక సాంకేతికతతో దీనిని నిర్మించారు. దీని ప్రారంభంతో జమ్మూ నుంచి శ్రీనగర్కు ప్రయాణ సమయం కూడా తగ్గుతుంది. ఈ వంతెన జీవితకాలం దాదాపు 120 ఏళ్లు అని ఇంజినీర్లు చెప్తున్నారు. దీనిపై గరిష్ఠంగా 100కి. మీ. వేగంతో రైలు వెళ్లే అవకాశం ఉంది. 1.31 కి.మీ. మేర విస్తరించిన దీని నిర్మాణానికి కేంద్రం సుమారు రూ.1,486 కోట్లు ఖర్చు చేసింది. అలాగే 28వేల టన్నుల ఉక్కును వినియోగించినట్లు తెలుస్తోంది. 2002లో అటల్ బిహారీ వాజ్పేయీ హయాంలో ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. అంటే ఇప్పుడు 23 ఏళ్ల తర్వాత ఇది పూర్తయింది.

## ఉగ్రవాదులు అతన్ని కూడా పొట్టనబెట్టుకున్నారు..

### పహల్గాం హీరోను గుర్తుచేసుకున్న మోదీ

కశ్మీర్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ పహల్గాం ఉగ్రదాడి గురించి ప్రస్తావించారు. పర్యాటకం, మానవత్వానికి పాకిస్థాన్ వ్యతిరేకమని దుయ్యబట్టారు.



**శ్రీనగర్, జూన్ 6, (రిపబ్లిక్ న్యూస్):** చినాబ్ వంతెన ప్రారంభోత్సవం జమ్మూకశ్మీర్ పురోగతికి ప్రతిబింబమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా.. కశ్మీర్లో అభివృద్ధిని ఆపలేరన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి కశ్మీర్ లోయలో పర్యటించిన ప్రధాని.. ప్రపంచంలోనే ఎత్తైన బ్రిడ్జిగా నిలిచిన చినాబ్ వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పామని పునరుద్ఘాటించారు.

"మన పొరుగు దేశం పర్యాటకానికి, మానవత్వానికి వ్యతిరేకం. మన పర్యాటకాన్ని దెబ్బతీసి పేదల పొట్టగొట్టాలని చూస్తోంది. ఆదిల్ హుస్సేన్ గుర్రం మీద పర్యాటకులను తీసుకెళ్లే పోనీవాలా. తన కుటుంబాన్ని పోషించేందుకు కష్టపడే అతడు.. ఆ రోజు ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడాడు. అతడినీ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదు. పాక్ కుయుక్తులను భారత్ ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంది. ఉగ్ర కుట్రలకు దీటుగా బదులిస్తున్నాం. కాశ్మీర్లో పర్యాటకాన్ని ధ్వంసం చేయాలని, దేశంలో అల్లర్లు సృష్టించాలని పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయక ప్రజల ప్రాణాలు పొట్టనబెట్టుకున్నారు. దానికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్తో మన శక్తి ఏంటో చూపించాం. సరిగ్గా నెల రోజుల క్రితం పొరుగు దేశంలోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశాం. పాక్ నాయకత్వానికి నిద్ర లేకుండా చేశాం. ఎన్ని కుట్రలు పన్నినా కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరు" అని మోదీ పునరుద్ఘాటించారు.

### 8వ తరగతిలో ఆ సీఎం కల.. మేం నెరవేర్చాం..

"ఈఫిల్ టవర్ కన్నా ఎత్తైన వంతెనను నిర్మించుకున్నాం. భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి చినాబ్ బ్రిడ్జ్ ఓ ప్రతీక. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం పర్యాటక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ బ్రిడ్జ్ నిర్మాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా.. మాతా వైష్ణోదేవి ఆశీర్వాదంతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో భారత రైల్వే నెట్వర్క్ కాశ్మీర్ కూడా అనుసంధానమైంది. ఇక కశ్మీర్ నుంచి కన్యాకుమారి అనేది వాస్తవ రూపంలోకి వచ్చినట్లయ్యింది. ఈ రోజు కోసం అనేక తరాలు ఎదురుచూశాయి. సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా 8వ తరగతి నుంచే ఈ ప్రాజెక్ట్ కోసం కలలు కన్నారు. ఇప్పుడు భాజపా ప్రభుత్వం దాన్ని నెరవేర్చింది" అని ప్రధాని మోదీ తెలిపారు.

## తొక్కిసలాట ఘటన..

### సీఎం సిద్ధరామయ్య పొలిటికల్ సెక్రటరీపై వేటు

కర్ణాటక ఇంటెలిజెన్స్ చీఫ్ హేమంత్ నింబాల్కర్ సహా పలువురు కీలక పోలీసు అధికారులను కర్ణాటక ప్రభుత్వం బదిలీ చేసింది.




**బెంగళూరు:, జూన్ 6, (రిపబ్లిక్ న్యూస్):** ఆర్సీబీ విజయోత్సవ పరేడ్ వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద బుధవారం చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై దర్యాప్తును పోలీసులు దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజకీయ కార్యదర్శి కె.గోవిందరాజు్ను పదవి నుంచి తొలగించారు. కర్ణాటక ఇంటెలిజెన్స్ చీఫ్ హేమంత్ నింబాల్కర్ సహా పలువురు కీలక పోలీసు అధికారులను బదిలీ చేసినట్లు సమాచారం. బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. అందరినీ ఒకేసారి అనుమతించడం వల్ల ఈ తొక్కిసలాట జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. దీంతో కర్ణాటక హైకోర్టు ఈ ఘటనను సుమోటోగా పరిగణించి విచారణ జరిపింది. లక్షల మంది క్రీడాభిమానులతో ముడిపడిన కార్యక్రమాన్ని నిర్వహించడంలో వైఫల్యం ఎవరిదో తేల్చి చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇదీ ఈ విషాద ఘటనపై చర్యల్లో భాగంగా కర్ణాటక క్రికెట్ అసోసియేషన్, ఆర్సీబీ ప్రతినిధులను బాధ్యులుగా పేర్కొంటూ తక్షణమే అరెస్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఆదేశించిన విషయం తెలిసిందే. అలాగే, బెంగళూరు పోలీస్ కమిషనర్ దయానంద, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ సీ. బాలకృష్ణ, డిప్యూటీ పోలీస్ కమిషనర్ (సెంట్రల్ డివిజన్) శేఖర్ హెచ్. టెక్కన్నవర్, అదనపు పోలీస్ కమిషనర్ వికాస్ కుమార్, కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్ సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఏకే గిరీష్లను వెంటనే సస్పెండ్ చేస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

## తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే స్పందించరేం?:హరీశ్ రావు

తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే బనకచర్ల అంశంపై రాష్ట్ర భాజపా నేతలు ఎందుకు స్పందించడం లేదని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు.



**దుబ్బాక, జూన్ 6, (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే బనకచర్ల అంశంపై రాష్ట్ర భాజపా నేతలు ఎందుకు స్పందించడం లేదని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాలు ఆ పార్టీకి పట్టవా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుబ్బాకలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నీతి ఆయోగ్ సమావేశంలో బనకచర్ల అంశంపై ప్రధాని మోదీని ఎందుకు ప్రశ్నించలేదని హరీశ్ రావు ప్రశ్నించారు. అపెక్స్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని ఎందుకు కోరడం లేదో చెప్పాలన్నారు. "సుప్రీంకోర్టుకు వెళ్లయినా సరే బనకచర్లను ఆపుతాం. ఎలాంటి అనుమతులు లేకున్నా ఏపీకి కేంద్రం నిధులిస్తోంది. మంత్రి ఉత్తమ్కుమార్‌రెడ్డి లేఖలు రాసి చేతులు దులిపేస్తున్నారు. శ్రీశైలం కుడి కాల్వ లైనింగ్ పనులు జరుగుతున్నా.. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లమన్నా స్పందించడం లేదు. శ్రీశైలం కుడి కాల్వ లైనింగ్ పనులను వెంటనే నిలిపివేయించాలి. బనకచర్లపై రాష్ట్ర భాజపా నేతలు ఎందుకు నోరు మెదపడం లేదు? గోదావరి జలాలపై తెలంగాణ శాశ్వతంగా హక్కు కోల్పోయే ప్రమాదముంది. శ్రీశైలం కుడి కాల్వ లైనింగ్ పనులు పూర్తయితే రోజుకు 90 వేల క్యూసెక్కుల నీటిని ఏపీకి తీసుకెళ్తారు. అదే జరిగితే హైదరాబాద్‌కు తాగునీరు కూడా దక్కదు. కేఆర్ఎంబీ కళ్లు మూసుకుని ఏపీకి దాసోహమైంది" అని హరీశ్ రావు ఆరోపించారు.

## మాజీ మంత్రి కేటీఆర్కు సుప్రీంకోర్టు నోటీసులు

మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

**దిల్లీ, జూన్ 6, (రిపబ్లిక్ న్యూస్):** మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల అవినీతికి పాల్పడిందని గతంలో కేటీఆర్ ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ నేత ఆత్రం సుగుణ ఫిర్యాదుతో ఉట్నూర్ పోలీస్టే స్టేషన్లో ఆయనపై కేసు నమోదైంది. కేసుని సవాల్ చేస్తూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. ఆయనకు అనుకూలంగా హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆత్రం సుగుణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆమె పిటిషన్పై విచారణ జరిపిన జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం.. పిటిషన్పై సమాధానం చెప్పాలని కేటీఆర్కు నోటీసులు జారీ చేసింది.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

